కావలిలో ఎడతెరిపిలేని వర్షం-జలమయమైన రోడ్లు

విశాలాంధ్ర- కావలి: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వలన రెండు రోజుల నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు కావలి రోడ్లు జలమయమయ్యాయి. వాతావరణ శాఖ ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై తగు చర్యలు చేపట్టారు. చెరువులు నీరు ఉండటంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెరువు కట్టలు దెబ్బతినే అవకాశం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొంతమంది రైతులు నారు మళ్ళు పోసుకున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కొంత పాక్షికంగా దెబ్బతినే అవకాశం ఉందని రైతాంగం తెలుపుతున్నారు. అదేవిధంగా కావలి మండలం కొత్త సత్రం గ్రామంలో పిడుగులు పడటంతో 11 గొర్రెలు చనిపోవడం జరిగింది. అదేవిధంగా భారీ వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

గురువారం 14 నవంబరు, 2024. 4 పేజీలు

కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయండి

- సీఎంను కోరిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: వైసిపి హయాంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నేతలపై బనాయించిన అక్రమ కేసును వెంటనే ఎత్తేసేలా ఆదేశాలు ఇవ్వాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. నుడా పదవి ప్రకటన అనంతరం తాడేపల్లికి వెళ్లిన కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి దంపతులుతొలుత నందమూరి బాలకృష్ణని మర్యాదపూర్వకంగా కలిశారు. సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం బాలయన వెంట పెట్టుకొని సీఎం చంద్రబాబుని మంత్రి నారా లోకేష్ ని సైతం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరినీ ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. నుడా పదవి ఇచ్చినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి హయాంలో టీడీపీ కార్యకర్తలపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని కోటంరెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. నెల్లూరు జిల్లా అభివృద్ధికి నుడా ద్వారా చెరగని ముద్ర వేసుకోవాలని ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. స్వయంగా నందమూరి బాలకృష్ణనే కోటంరెడ్డి దంపతులను తీసుకొని సీఎం చంద్రబాబుని, నారా లోకేష్ని కలిశారు.

కోవూరులో గిరిజనుల సమస్యలను పరిష్కరించండి

అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కోవూరు నియోజకవర్గంలో యానాదులు,చల్ల యానాదులు అధిక సంఖ్యలో ఉంటారని, వారిసమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారంఆమె అసెంబ్లీలో మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం మొత్తంలో 100కు పైగా గిరిజన కాలనీలు ఉన్నాయని, వీరందరూ దివంగత ముఖ్యమంత్రి,ఎన్టీ రామారావు కట్టించిన ఇళ్లలోనే నివసిస్తున్నారన్నారు. వీటిల్లో దాదాపు 6 వేల ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, వీరికి నూతన ఇళ్ళను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు మండలం చంద్రశేఖరపురంలో ఏకలవ్య మోడల్ స్కూల్ మాత్రమే ఉందని, గిరిజనుల విద్యా ప్రమాణాలనుపెంపోదించడానికి మండలానికి ఒకటి చొప్పున ఏకలవ్య మోడల్ స్కూల్ ని ప్రతిపాదించాల్సినదిగా కోరారు.అలాగే గిరిజనులకు ఆధార్ కార్డుల జారీలో సమస్య ఉండడం వలన ప్రభుత్వ పథకాలు వారికి చేరడం లేదని, దీనికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం యానాది కార్పొరేషన్ ద్వారా అధిక మొత్తంలో నిధులను కేటాయించి గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాల్సిందిగా సభాముఖంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రశ్నలకు రాష్ట్ర గిరిజనశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమాధానమిస్తూ, ఏకలవ్య పాఠశాలలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, ప్రస్తుతం మన ప్రభుత్వం హయాంలో వాటిని ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. గిరిజనుల అభివృద్ధికి బడ్జెట్లో 7,500 కోట్లు కేటాయింపులు చేశామని, తప్పకుండా గిరిజనుల సమగ్రాభివృద్ధికి పాటుపడతా మన్నారు.

ర్యాంకింగ్స్ పొందేందుకు నిపుణుల కమిటీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నాణ్యత ర్యాంకింగ్స్‌ను మెరుగుపరచడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ, విశ్వవిద్యాలయం స్థితిని పారామితుల ప్రకారం సమీక్షించి, 2027 నాటికి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో టాప్ 100లోకి చేరే వ్యూహాలను రూపొందించడానికి సిఫార్సులు అందించేందుకు నియమితమైంది. ఈ సందర్భంలో నిపుణుల కమిటీ మంగళవారం విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, ఎన్ఐఆర్ఎఫ్ పారామితుల అనుసారం బలం, బలహీనతలు, అవకాశాలు సవాళ్లను సమీక్షించింది. ఈ సమీక్షలో, నిపుణుల కమిటీ సభ్యుల్లో ఒకరైన డా. రాజశేఖర్ బెల్లంకొండ మాట్లాడుతూ ప్రైవేట్ విశ్వవిద్యాలయాలతో పోటీపడుతూ విశ్వవిద్యాలయాన్ని టాప్ 100లో నిలుపుకోవడం అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పరిశోధన కార్యకలాపాలు ప్రచురణలు, ప్రాజెక్టులు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు శిక్షణ కార్యక్రమాలను పెంచడం ద్వారా విశ్వవిద్యాలయ ప్రగతిని సాధించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, మేధావులు పరిశ్రమలతో కలిసి ఉద్యోగావ కాశాలు, ఇంటర్న్‌షిప్‌లు, విశ్వవిద్యాలయానికి నిధులు, పరిశోధన కార్యాచరణలు గెస్ట్ లెక్చర్లు నిర్వహించేందుకు ప్రఖ్యాత ఫ్యాకల్టీని ఆహ్వానించడం అవసరమని డా. రాజశేఖర్ సూచించారు. అలాగే, బోధనేతర సిబ్బంది సమర్థవంతమైన టీం వర్క్ కలిగి ఉండాలని, సింగిల్ విండో సిస్టమ్, ఆటోమేషన్ సిస్టమ్, అభిప్రాయ, అభినందన అంశాల్లో అభివృద్ధి సాధించాలని, విశ్వవిద్యాలయంలో పనితనం కల్పించే వాతావరణాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ సమీక్షల్లో, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. విజయ భాస్కర్ రావు, నిపుణుల కమిటీ సభ్యులు డా. రాజశేఖర్ బెల్లంకొండ ఫార్మర్ ప్రోవైస్ చాన్సలర్, హైదరాబాద్ విశ్వవిద్యా లయం), ప్రొఫెసర్ పీజూష్ కాంతి పాణిగ్రహి (డైరెక్టర్, కలకత్తా విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ సంజయ్ ధోలే, రిజిస్ట్రార్ డా. కె. సునీత, కోఆర్డినేటర్ నిర్ఫ్ డా. ఎస్.బి. సైనాథ్ మరియు ఇతర విశ్వవిద్యాలయ ఎన్ ఐ ఆర్ ఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించి

నగరాభివృద్ధికి తోడ్పడండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి నగరం అభివృద్ధికి బాధ్యతగా బకాయిదారులంతా సహకరించాలని కమిషనర్ తెలియజేశారు. స్పెషల్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా స్థానిక మినీ బైపాస్ లోని వివిధ కమర్షియల్ బిల్డింగులు, నూతన భవన నిర్మాణాలను వివిధ విభాగాల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. టౌన్ ప్లానింగ్ విభాగం అనుమతుల మేరకు భవన నిర్మాణాలు జరిగాయా లేదా అని తెలుసుకునేందుకు భవనాలకు కొలతలు వేయించి చెక్ చేశారు. కమర్షియల్ బిల్డింగ్ లకు రెసిడెన్షియల్ అసెస్మెంట్ ఏమైనా జారీ చేశారా అని సంబంధిత దస్త్రాలను కమిషనర్ పరిశీలించారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్సుల మంజూరు, ప్రకటనల పన్నులను ఏ విధంగా జమ చేస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. బకాయిదారుల నుంచి రావాల్సిన మొండిబకాయలను వసూలు చేయాలని సంబంధిత విభాగం అధికారులను ఆదేశించారు. పన్నుదారులంతా క్రమం తప్పకుండా తమకు చెందిన ఆస్తి పనులను చెల్లించి నగరవ్యాప్తంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు సహకరించాలని కమిషనర్ కోరారు. మొండి బకాయిదారులను గుర్తించి పన్నులను వసూలు చేయాలని సంబంధిత విభాగం రెవెన్యూ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రతి వారం ఇదేవిధంగా స్పెషల్ డ్రైవ్ ద్వారా వివిధ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న అన్ని అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించనున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. అనంతరం స్థానిక మినీ బైపాస్ లోని నుడా ఎన్టీఆర్ పార్కును కమిషనర్ సందర్శించి పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అతి త్వరలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ కృష్ణ కిషోర్, డిప్యూటీ సిటీ ప్లానర్,అసిస్టెంట్ సిటీ ప్లానర్, రెవెన్యూ ఆఫీసర్లు, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

లోపలి పేజీలలో....

కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణపై చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్సీ .....4లో

వ్యవసాయ సాగుకు సిద్ధమవుతున్న రైతన్నలు .....4లో

పోలీసు వ్యవస్థపై గౌరవం ఉంది :కాకాని ......3లో

అయోడిన్ లోపం పై పాఠశాల పిల్లలలో అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా ఐటీసీ లిమిటెడ్ సహకారంతో ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్ మెంట్ అయోడిన్ లోపం గురించి చైతన్యం కలిగించడం ఆరోగ్యకరమైన ఆహారం తిను పద్ధతుల పై పాఠశాల విద్యా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ మేరకు వెంకటాచలం మండలం లోని జెడ్ పీ స్కూల్ లో అయోడిన్ ఆహారం యొక్క ప్రాధాన్యత పై విద్యార్దులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళగిరి లోని ఎయిమ్స్ సీనియర్ రెసిడెంట్, కమ్యూనిటీ ఫ్యామిలీ మెడిసిన్ విభాగం వైద్యులు డాక్టర్ వీసమ్ అనంత ఈ సందర్భంగా అయోడిన్ డెఫిషియెన్సీ డిజార్డర్స్ (ఐడిడి) యొక్క ప్రాధాన్యతను తెలిపారు. అయోడిన్ తీసుకోవలసిన ప్రాధాన్యత, ఐడిడి వాటి లక్షణాలు తదితర అంశాల గురించి వివరించారు. ఐటిసి లిమిటెడ్ న్యూట్రిషన్ సైన్సెస్ విభాగ హెడ్ డాక్టర్ అగాథా బెట్సీ మాట్లాడుతూ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం ద్వారా, భారతీయులలో ముఖ్యంగా విద్యార్థులు, గర్భిణీలు, పాలిచ్చు తల్లులు, ఫ్రంట్ లైన్ కార్యకర్తలలో అయోడిన్ లోపం యొక్క సమస్యను పరిష్కరించే లక్ష్యం తో పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా30 జిల్లాల్లోని కుటుంబాలు పాఠశాలలను చేరుకునే లక్ష్యాలను కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా అయోడిన్ లోపంతో వచ్చే వ్యాధులను నివారించడానికి కీలకమైన కావలసినంతగా అయోడిన్ ను తీసుకోవాలని తెలియచేస్తూ స్కూల్ గోడలలో ఒక గోడ పైన కీలకమైన సందేశాలు పెయింట్ చేసారు. విద్యార్థులు కూడా కరపత్రాలు పంపిణీ చేసారు. విద్యార్థులకు బహుమతులు అందచేసారు.

నిర్ణీత వ్యవధి లోపు ప్రజా సమస్యలను పరిష్కరించండి: ఎమ్మార్వో

విశాలాంధ్ర- కావలి రూరల్: విధి నిర్వహణలో ఆలసత్వం వహించకుండా నిర్ణీత కాల వ్యవధి లోపల ప్రజల నుంచి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కావలి ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ సూచించారు. బుధవారం కావలి మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పంచాయతీల వీఆర్వోలు ,సర్వేర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ సిబ్బంది తప్పకుండా ప్రజా సమస్యలపై దృష్టి సారించి త్వరితగతన నిర్ణీత కాల వ్యవధి లోపల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సాధ్యమైనంతవరకు సమస్యలు పరిష్కారం దిశగా రెవెన్యూ సిబ్బంది విధి నిర్వహణ సాగించాలని కోరారు. ఎవరైనా విధి నిర్వహణలో ఆలసత్వం వహించకుండా సమస్యలు పరిష్కారం దిశగా సిబ్బంది కృషి చేయాలని కోరారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ హెచ్చరించారు.

అమ్మవారిపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర–గుడ్లూరు: మండలంలోని అమ్మవారిపాలెం మరియు గుడ్లూరు–1 రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిబి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోం దాది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమంలో ఆడవిరాజుపాలెం వరి నాట్లు వేయుచున్న పొలాన్ని సందర్శించి సూచనలు సలహాలను అందించారు. నాట్లు వేసేసమయములో 2సీమ్ సరిపోతుంది. ఎత్తు పల్లాలు లేకుండా బాగా చదును చేసుకోవాలి. 2 సీమ్ కన్నా తక్కువ ఉన్నా లేక ఎక్కువ ఉన్నా పిలకలు సంఖ్య సరిగరావు. అరుతడి పద్ధతిని పాటించినయడల ఎక్కువ పిలకలు వస్తాయి. బురద పదును ఉన్నప్పుడు మాత్రమే ఎరువులు వాడాలి. అంకురం దశనుండి గింజ గట్టిపడే దశవరకు 5 సీమ్ నీరు ఉండేలా చూసుకొని అధిక దిగుబడి సాధించవలసినదిగా రైతులకు మనవిచేశారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచులు, నాయకులు గ్రామ ఉద్యాన/వ్యవసాయ సహాయకులు హరికృష్ణ , సౌభాగ్యవతి మరియు రైతులు పాల్గొన్నారు.

సంయుక్త ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు

ఆటలు, డాన్స్ పోటీలు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర –కావలి : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ ద్వారా చదువుకుంటున్న విద్యార్థులకు మూడు రోజుల పాటు ఆటలు పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహించి ఒక రోజు ముందుగానే నేడు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు జయచంద్ర నాయుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్లా.రఘు కుమార్ రెడ్డి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేటి ముఖ్య అతిథులు వేలూరు జయచంద్ర నాయుడు,బుర్లా.రఘు కుమార్ రెడ్డి గార్లు మాట్లాడుతూ మన భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 14 వ తేదీన బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. నెహ్రూకి నివాళిగా ఈ బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. 'చాచా నెహ్రూ' అని ముద్దుగా పిలుచుకునే నెహ్రూ నవంబర్ 14, 1889న జన్మించారని ,పిల్లల పట్ల ఆయనకున్న అభిమానానికి పేరుగాంచారని, అతను 1955లో పిల్లల కోసం ప్రత్యేకంగా దేశీయ సినిమాలను రూపొందించడానికి చిల్డ్రన్స్ ఫిల్మ్ సొసైటీ ఇండియాను కూడా స్థాపించాడని తెలిపారు. ఇటువంటి మహనీయుడిని గుర్తు చేసుకుంటూ సంయుక్త సేవా సంస్థ ద్వారా పిల్లలకు ఆటల పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. పిల్లలందరూ చక్కగా చదువుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను అభినందించారు.

మాలల మహాగర్జన సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: ఎస్సీ రిజర్వేషన్ ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా కందుకూరు ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరులోని మెర్సి స్కూల్ ఆవరణలో ఈ నెల 17వ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు మాలల మహాగర్జన సభ నిర్వహించబడుతుంది ఈ సభలో ముఖ్య వక్తలు సభాధ్యక్షులు చిటితోటి శ్రీరాములు ప్రధాన వక్తలు జూపూడి ప్రభాకర్ రావు మాజీ శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి ఎక్స్ ఎంపీ శాసనసభ్యులు చెన్నూరు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రం అలాగే కేఆర్ నాగరాజు రిటైర్డ్ ఐపిఎస్ శాసనసభ్యులు వర్ధన్నపేట నియోజకవర్గం తెలంగాణ దివ్య కాంప్లె సమతా సైనికులు జాతీయ ప్రధాన కార్యదర్శి విశిష్ట అతిథులు బి ఎన్ విజయకుమార్ శాసనసభ్యులు సంతనూతల పాటు నియోజకవర్గం జిఎస్ఆర్కెఆర్ విజయ్ కుమార్ రిటైర్డ్ ఐఏఎస్ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పులేటి దేవి ప్రసాద్ పండు అశోక్ బాబు మంచా మల్లేశ్వరి అన్నవరపు కిషోర్ తుల్లి బిల్లి అశోక్ బాబు డిసిహెచ్ మాలకొండయ్య బి వెంకటేశ్వర్లు చనమాల వెంకటేశ్వర్లు లింగా బత్తిన బ్రహ్మయ్య అలాగే లీగల్ అడ్వైజర్ మరియు ప్రత్యేక అతిథులు ఆర్గనైజింగ్ కమిటీ అందరూ కూడా ఈ సభలో పాల్గొంటున్నారు కావున వేలాదిగా కందుకూరు నియోజకవర్గం లోని మాలలు ఈ బహిరంగ సభలో పాల్గొంటారు.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

CIN: L05005AP1990PLC011276

రిజిస్టర్డ్ ఆఫీస్ : వెంకన్నపాలెం గ్రామం, టి.పి. గూడూరు మండలం, నెల్లూరు జిల్లా, ఏపీ పిన్–524 002

ఫోన్: 88976 28787, ఇమెయిల్: cs@sharatindustries.com, వెబ్‌సైట్ : www.sharatindustries.com

30 సెప్టెంబరు, 2024 తో ముగిసిన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సర ముగింపునకు ఏకీకృత ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాల ప్రకటన

మొత్తం వెరసి రూ.లక్షలలో (షేర్ డేటా కాకుండా)

వ. సం.	వివరాలు	త్రైమాసికం ముగింపు			అర్ధ సంవత్సరం ముగింపు		సంవత్సరం ముగింపు
		30- సెప్టెంబర్ -24	30- జూన్ -24	30- సెప్టెంబర్ -23	30- సెప్టెంబర్ -24	30- సెప్టెంబర్ -23	31- మార్చి-24
		ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేసినది
1	నిర్వహణల నుండి మొత్తం ఆదాయం	10,056.42	9,014.37	9,725.56	19,070.80	17,732.71	30,274.69
2	మొత్తం ఖర్చులు	9,514.14	8,591.02	9,333.90	18,105.15	17,091.90	29,508.77
3	ఈ కాలానికి పన్నుకు ముందు నికర లాభం (పన్నుకు ముందు, ప్రత్యేకమైన మరియు /లేదా అసాధారణ ఐటెమ్‌లు)	542.29	423.36	391.65	965.64	640.81	765.92
4	ఈ కాలానికి పన్నుతర్వాత నికర లాభం (ప్రత్యేకమైన మరియు /లేదా అసాధారణ ఐటెమ్‌ల తర్వాత)	372.71	305.58	280.98	678.29	460.82	587.30
5	ఈ కాలానికి మొత్తంగా సమగ్ర ఆదాయం [ఈకాలాని (పన్నుతర్వాత)కి కలిగియున్న లాభం మరియు ఇతరత్రా సమగ్ర ఆదాయం] (పన్ను తర్వాత)	372.71	305.58	280.98	678.29	460.82	587.99
6	ఈక్విటీ వాటా మూలధనం	2,391.25	2,391.25	2,391.25	2,391.25	2,391.25	2,391.25
7	పునర్ మూల్యాంకన నిల్వ మినహాయించి ఇతర ఈక్విటీ						6,001.36
8	ముఖ విలువ రూ.10 చొప్పున ఒక్కో వాటాకు ఆర్జనలు						
	మౌలిక మరియు డైల్యూటెడ్ అయిన ఇపిఎస్ రూ.లలో	1.56	1.28	1.18	2.84	1.93	2.46

గమనిక: 1 ముఖ్యమైన స్టాండలోన్ ఫలితాల సంఖ్యలు కింది విధంగా:

వ. సం.	వివరాలు	త్రైమాసికం ముగింపు			అర్ధ సంవత్సరం ముగింపు		సంవత్సరం ముగింపు
		30- సెప్టెంబర్ -24	30- జూన్ -24	30- సెప్టెంబర్ -23	30- సెప్టెంబర్ -24	30- సెప్టెంబర్ -23	31- మార్చి-24
		ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేసినది
1	నిర్వహణల నుండి మొత్తం ఆదాయం	10,056.42	9,014.37	9,725.56	19,070.80	17,732.71	30,274.69
2	ఈ కాలానికి పన్నుకు ముందు నికర లాభం	542.29	423.36	391.65	965.64	640.81	765.92
3	ఈ కాలానికి పన్ను తర్వాత నికర లాభం	372.71	305.58	280.98	678.29	460.82	587.30

ఎ) పైన పేర్కొన్నబడినది సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 కింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో దాఖలు చేసిన త్రైమాసిక ముగింపు ఆర్థిక ఫలితాల సవివరమైన స్వరూపానికి సంగ్రహరూపం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి స్వరూపం స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ బిఎస్ఇ లిమిటెడ్ **(www.bseindia.com)** లో లభ్యమగును మరియు కంపెనీ వెబ్‌సైట్ **www.sharatindustries.com** లో చూడవచ్చును.

బి) బి) గత కాలాల అంకెలు.. ప్రస్తుత కాలాల వివరణకు సరిపోల్చుటకు అవసరమైన చోట తిరిగి సమీకరించబడినవి.

ప్రదేశం : నెల్లూరు
తేదీ : 12 నవంబరు, 2024

ఎస్.ప్రసాద్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
(డిఐఎన్ : 00069094)

విద్య - వైద్యంకు నిధులు పెంచండి : బీజేపీ జిల్లా నేత బోలా శీను



విశాలాంధ్ర-మనుబోలు: వైద్యా విద్యానికి నిధులు పెంచమని మద్యం ధరలు తగ్గించాలని జిల్లా బిజెపి నేత బోలా శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఒక కుటుంబం ఒక సమాజం ఒక దేశం ఇవన్నీ బాగుపడాలంటే ఏకైక ఆయుధం విద్య. చదువు మాత్రమే ఒక కుటుంబాన్ని శాశ్వతంగా పేదరికం నుంచి బయటపడేయగలదన్నారు. తరతరాలుగా కూలి చేస్తూ బతికేవాడు తర్వాత తరాన్ని కూలీగానే చేస్తున్నాడు అంటే వాడిని ఆ లోకం నుంచి బయటపడకుండా కొన్ని శక్తులు విజయవంతమయినట్లు. ఆ శక్తులకు కాపటలిస్టులు, ఫ్యూడలిస్టులు అని రకరకాలుగా ఎవరికి తోచిన పేర్లు పెట్టుకోవచ్చు. వాడికి మందు లభ్యత, ధర అందుబాటులోకి తెచ్చి మత్తు లోకంలోకి నెట్టి నీ జీవితాన్ని రాబోయే పాతిక ఏళ్ల తర్వాత గొప్పగా చేయటమే నా ఆశయం అని చెప్పటమే ఆ శక్తులపని ,చివరకు జరిగేది ఏమిటంటే అక్షరాస్యతలో ఆ సమాజం వెనకపడటం, మందు తాగేవారిలో ముందు ఉండటం చదువు కేవలం డబ్బు సంపాదనకు సంబంధించిన అంశం మాత్రమే కాదని. ఆరోగ్యం, ఒక మనిషి ఎంతకాలం బతకాలి అన్నది కూడా నిర్ణయిస్తుంది. పదో తరగతితో ఆపిన వారు, డిగ్రీ చదివిన వారికన్నా షుమారు 14 సంవత్సరాలు తక్కువ బతుకుతారు. అలాగే డిగ్రీ చదివిన వారి కన్నా మాస్టర్స్ డిగ్రీ చేసిన వారు, వారికన్నా చేసిన వారు ఎక్కువకాలం బతుకుతారు అని లెక్కలు చెబుతున్నాయి. దీనికి ప్రధాన కారణం ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాల మీద అవగాహన వలన వారు అలవరుచుకున్న జీవన విధానం.

అంకభూపాలపురంలో టిడిపి సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని అంక భూపాలపురం గ్రామంలో కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు ఆదేశాల మేరకు అంక భూపాలపురం తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చెంచు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముమ్మరంగా రెండో రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతున్నది సభ్యతం కార్యక్రమం వలన ప్రయోజనాలను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బక్క మంతల మాల్యాద్రి డీలర్పంది. లక్ష్మీనారాయణ, పేరుబోయిన వెంకటరత్నం, బిల్డర్ చెంచు శ్రీనివాసరావు బత్తుల సైదులు బత్తుల. చిన్న వెంకటేశ్వర్లు మంగీ, సురేష్ బత్తుల రాములు, మంగి లాజరుమల్లెల, అంకయ్య బింగినేని. మాల్యాద్రి పాల్గొన్నారు

గృహ ప్రవేశ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి మండలం తుమ్మలపెంట పంచాయతి మోర్లవారి పాలెం గ్రామ వైయస్ఆర్ సీపీ నాయకులు జంపాని ప్రసాద్ ఇటీవల నూతన గృహప్రవేశం చేసినందున వారి నివాసమునకు బుధవారం కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వెళ్లి శుభాకాంక్షలు అందజేశారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

విలేకరి మృతి: మాజీ మంత్రి నివాళులు

విశాలాంధ్ర-విడవలూరు: సీనియర్ జర్నలిస్టు విడవలూరు ఆంధ్రప్రభ విలేకరి మస్తాన్ మృతి పట్ల మాజీ మంత్రి నలపరెడ్డి కుమార్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆ మస్తాన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు బుధవారం నివాసంలోనే తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రసన్నకుమార్ రెడ్డి, జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు స్థానిక నాయకులతో కలిసి విడవలూరులోని మస్తాన్ స్వగృహానికి చేరుకుని మృతదేహానికి బుధవారం నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని తెలిపారు. మస్తాన్ మంచి జర్నలిస్టుగా పేరు ఉందని ప్రసన్న కొనియాడారు.

పోలీసు వ్యవస్థపై గౌరవం ఉంది :కాకాని

విశాలాంధ్ర-ముత్తుకూరు: సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తన కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లు చేస్తున్న అవినీతిపై నియోజకవర్గం వాచ్మెన్ గా పనిచేసి వారి అవినీతి, అన్యాయాలను బయట పెట్టడం ఆపేది లేదని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పై ముత్తుకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు రావడంతో తనని విచారించేందుకు విచారణకు ఆయన బుధవారం స్టేషన్ కు వచ్చారు. విచారణ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనపై ఐదు నెలల కాలంలో నాలుగు కేసులు పెట్టడం జరిగిందన్నారు. రెండు కేసులు సంబంధించి వెంకటాచలం మండలంలో తనను విచారించారని, ఒక కేసు కు సంబంధించి నేడు ముత్తుకూరు పోలీస్ స్టేషన్లో విచారణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాజ్యాంగానికి విరుద్ధంగా, వాక్ స్వాతంత్రానికి విరుద్ధంగా తనపై 3 సోషల్ మీడియాపై వచ్చిన ఆరోపణలపై, ఇసుక ధర్నాపై మొత్తం నాలుగు కేసులు తనపై నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ పోలీసు వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని అందువల్లే తాను తనకు సంబంధం ఇచ్చిన తక్షణం స్పందించి విచారణకు హాజరవుతున్నానన్నారు. కనుపూరు కెనాల్ టెండర్లు పూర్తికాకముందే పనులు చేయడంపై, ఇసుక, మట్టి తరలింపు, బెల్ట్ షాపులకు వేలంపాటలు నిర్వహించడంపై, ఒక మహిళ పొదలకూరులో తనకు జరిగిన అన్యాయంపై విలేకరుల సమావేశం పెట్టడంపై తాను ప్రశ్నించకుండా ఉండబోనని, తనపై ఎన్ని కేసులు పెట్టిన, ఇన్ని విచారణలు చేసిన, జైలుకు పంపిన సోమిరెడ్డి, తన కుమారుడు రాజగోపాల్ రెడ్డిలు చేస్తున్న అవినీతి ఆరోపణలను ప్రశ్నించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గం పూర్తిస్థాయిలో దోచుకుంటున్న మీపై మాట్లాడకుండా ఉండనని, తనకు అధికారం ఉన్న లేకపోయినా సర్వేపల్లి నియోజకవర్గ సమస్యలపై పోరాడుతుంటానని ఆయన తెలిపారు. అధికారం ఉన్న లేకపోయినా సర్వేపల్లి ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకోనని వారి వెంట తను ఉంటానని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి ఆరోపణలపై పోలీసుకు ఫిర్యాదు చేసిన వారు ఫిర్యాదులు తీసుకోవడం లేదని, ప్రస్తుతం ఏ నాయకుడు,ఏ అధికారి అయినా సరే తమపై తమ నాయకులపై తమ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన వారిపై తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అలాగే ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 11 నియోజకవర్గాల్లో తమ పార్టీ నాయకులు గాని కార్యకర్తలకు గానీ ఎలాంటి ఇబ్బంది జరిగిన తాము ఊరుకోబోమని ఆయన తెలిపారు. తాను విచారణకు వస్తుంటే వెళ్ళనీయకుండా అధికార పార్టీ నాయకులు చేసిన ప్రయత్నాలను పోలీసులు వారికి సహకరించడం పై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తనపై ముత్తుకూరు పోలీస్ స్టేషన్ లో బెల్ట్ షాపులకు వేలం పాటలు నిర్వహించి క్యాష్ కొట్టు షాపు పట్టు అన్న తాను చేసిన ఆరోపణలపై విచారణ జరిపించారని అలాగే 54 ప్రశ్నలు తనపై సంధించి అడగడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో ప్రజలు తెలుపుతున్న సమస్యలు తన ప్రశ్నలు అని ఆయన తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఏ ఒక్కరికి అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిన అందుకు సంబంధం ఉన్న సోమిరెడ్డి పై తక్షణం ప్రశ్నించకుండా ఉండబోనని ఎలాంటి కేసులుకైనా, అవసరమైతే జైలుకు కూడా వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. ముత్తుకూరు మండలంలో మండల పార్టీ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, భారీగా తరలివచ్చారు. వారిని కట్టడి చేసేందుకు పోలీసులు జరిపి వారందరూ పార్టీ కార్యాలయంలో ఉండేవిధంగా తనను మాత్రమే తమ వెంట రావాలని పోలీస్ వాహనంలో మత్స్య కళాశాల వద్ద నుండి విచారణకు తీసుకొని వెళ్లారు. అయితే టిడిపి శ్రేణులు ముత్తుకూరు బస్టాండ్ సెంటర్ నందు కాకాని గోవర్ధన్ రెడ్డి తన అనుచరులతో ప్రదర్శనగా వస్తే అడ్డుకునేందుకు సిద్ధంగా ఉండడంతో పోలీసులు వారిని కూడా అక్కడ నుంచి పంపించేశారు. పోలీసులు చేసిన ప్రయత్నం ఫలించడంతో ఎలాంటి సంఘటన జరగకుండా కాకాని గోవర్ధన్ రెడ్డి విచారణ ప్రశాంతంగా ముగిసింది. అలాగే సర్వేపల్లి నియోజకవర్గం లోని మనుబోలు, వెంకటాచలం, తోటపల్లి గూడూరు మండలాల పార్టీ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి:ఎస్ఐ

విశాలాంధ్ర -మనుబోలు: ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ రాకేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక డ్రైవ్ బుధవారం నిర్వహించామని మనుబోలు ఎస్సై రాకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాని కారణమైన వ్యక్తులను సులభంగా గుర్తించవచ్చని అన్నారు. అదే విధంగా దొంగతనాలను పసిగట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 150 కెమెరాలు గుర్తించామని అన్నారు ప్రతి దుకాణ దారు తో సమావేశం ఏర్పాటు చేసి చర్చించడం జరిగిందన్నారు. పోర్టు రోడ్డులో హైవే పనులు జరుగుతున్నందున పనులు పూర్తయ్యాక అక్కడి సమస్యలను పరిష్కార శిఖ చర్యలు తీసుకుంటామని అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు డోనర్లు ఎవరైనా ముందుకు రావచ్చని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగాసిసి కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం ముసునూరు వైఎస్ఆర్సిపి నాయకులు ముంగమూరు మాధవ రెడ్డి కుమారుడు మహేష్ రెడ్డి వివాహము ఇటీవల జరిగిన సంద ర్భంగా ముసునూరు లోని వారి నివాసమునకు బుధవారం కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే మెంట కావలి పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

కార్మిక వర్గానికి బడ్జెట్లో ప్రాధాన్యతేది

విశాలాంధ్ర-నెల్లూరు: సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వలేదని ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోలగట్ల సురేష్ విమర్శించారు. సోమవారం బుచ్చిరెడ్డిపాళెంలో సిఐటియు కార్యాలయంలో జరిగిన మండల ఆటో యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో ట్రాన్స్పోర్ట్ రంగానికి, కార్మిక రంగానికి సరైన కేటాయింపులు లేవన్నారు. ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న కార్మిక వర్గానికి నిరాశ పరిచింది న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాహనాల ఎఫ్సీ స్కానింగ్ విధానం వలన తీవ్రం జాప్యంజరుగుదని అందువల్ల రద్దు చేయాలన్నారు . లైసెన్స్ , ఎఫ్సీలు ఇది వరకు మాదిరిగా ఆర్ టి ఓ అధికారులే ఇవ్వాలన్నారు. జిల్లా అధ్యక్షులు యంవి రాజ మాట్లాడుతూ ఆటో కార్మికులపై ఫైనాన్స్ సంస్థల యాజమాన్యాల వేధింపుల ఆపాలి అన్నారు. ఆటో కార్మికులు కూడా పోలీసుల నిబంధనలకు అను గుణంగా ప్యాసింజర్లను రవాణా చేయాలని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీని 13 మందితో ఎన్ను కున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా పాశం రాజయ్య, దాసరి రాజయ్యలను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మునీర్ అహ్మద్, చల్లకొలుసు మల్లికార్జున, షేక్ ఖాదర భాషాలు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు ఏపి ఎస్ ఆర్టీసి డిపో మేనేజర్ వై అనిల్ కుమార్ రాపూరు ప్రాంత ప్రజలకు ఆర్టీసి సేవలను మెరుగు పరిచేందుకు సలహాలు, సూచనల కొరకు బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుండీ 4 గంటలు వరక డయల్ యువర్ డిఎం కార్యాక్రమం నిర్వహించుచున్నందన సలహాలు, సూచనలు ఫోన్ ద్వారా తెలుపగలరని రాపూరు ఆర్టీసి డిపో మేనెజర్ వై అనిల్ కుమార్ తెలియజెసారు

చిలుక ఏకాదశికి
శివాలయంలో ప్రత్యేక పూజలు: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు మూలాపేట మూలస్థానేశ్వర శివాలయం లో కార్తీక మాసం చిలుక ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు కృష్ణ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఆర్వి కృష్ణా రెడ్డి దంపతులు విద్యా సంస్థల సిబ్బందితో కలిసి మహశివునికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ ఆర్వి కృష్ణా రెడ్డి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖరెడ్డి మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన కార్తీక మాసంలో మూలాపేటలోని మూలస్థానేశ్వరాలయంలో మహా శివునికి అభిషేకాలు పూజలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా తమ విద్యాసంస్థల నుంచి చిలుక ఏకాదశిని పురస్కరించుకొని మహాశివునికి ప్రత్యేక అభిషేకాలుపూజలు.భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.

కురిసిన వర్షం- రైతుల హర్షం

విశాలాంధ్ర- వరికుంటపాడు: బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో తెలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసింది. ఈ సందర్భంగా పలువురు రైతులు విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ కురిసిన వర్షంతో పొద్దు తిరుగుడు, పచ్చిశెనగ మొదలగు పంటలు సాగు చేసుకోవచ్చని ముఖ్యంగా సాగులో ఉన్న కంది, మినుము, పొగాకు పైర్లకు వర్షంతో మేలు జరిగిందని వారు హర్షం వెలిబుచ్చారు.

మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దు: తాసిల్దార్

విశాలాంధ్ర-విడవలూరు: బంగాళాఖాతంలో ఏర్పడ్డ ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా రూపాంతరం చెందిందని మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని విడవలూరు మండలతాసిల్దార్ చంద్రశేఖర్ బుధవారం తెలిపారు.గత రెండురోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు బయటికి రాకుండా ఉండాలనిఆయన హెచ్చరించారు.

ముఖ్యమంత్రికి సురేష్ రెడ్డి ధన్యవాదాలు

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ఆర్టీసీ నెల్లూరు రీజనల్ జోన్ చైర్మన్ గా బిజెపి జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి.ని కూటమి ప్రభుత్వం నియామకం చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి సురేష్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎమ్మెల్యే మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరినీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ను బిజెపి శాసనసభపక్ష నేత విష్ణుకుమార్ రాజులను కలిసి ధన్యవాదాలు తెలియచేశారు. ఆర్టీసీ నెల్లూరు రీజనల్ జోన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ముఖ్యమంత్రికి అలాగే ఎమ్మెల్యేలకు సురేష్ రెడ్డి తెలిపారు.

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా తాటవర్తి వాసు

విశాలాంధ్ర- కావలి: కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా కావలి నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు నియమితులైనారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణపై చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : శాసన మండలి సమావేశాల్లో కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ పై తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. గత ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ కొరకు జీ ఓ114 తీసుకువచ్చింది.. అయితే ఈ జీవో ప్రకారం కొన్ని డిపార్ట్మెంట్ ల్లో కొంతమంది ఉద్యోగులు మాత్రమే రెగ్యులర్ అయ్యారని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న 3618 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు రెగ్యులర్ కాలేకపోయారని తెలియజేశారు. కాంట్రాక్ట్ లెక్చరర్లు అందరినీ రెగ్యులర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

రైల్వే డిఆర్ఎంను కలిసిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కావలి: విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) నరేంద్ర పాటిల్ ని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలిసి కావలి నియోజకవర్గం కు సంబంధించిన పలు రైల్వే సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. ఫ్లై ఓవర్, అండర్ పాస్ బ్రిడ్జి లకు సంబంధించిన పలు ప్రతిపాదనలు, పెండింగ్ లో ఉన్న పనులకు సంబంధించిన వినతి పత్రాలను శాసనసభ్యులు డిఆర్ఎం కి అందజేశారు. ఎమ్మెల్యే తెలిపిన ప్రతి ప్రతిపాదనకు డిఆర్ఎం సానుకూలంగా స్పందించారు.

నేడు తాళ్లపాలెంకు ట్రైనీ ఐఏఎస్‌లు

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి మండలం తాళ్లపాలెం పంచాయతీకి మధురై నుంచి ఐదు మంది ట్రైని ఐఏఎస్ లు గురువారం వస్తున్నందున కావలి డిఎల్‌పిఓ మాధవి, కావలి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి తాళ్లపాలెం పంచాయతీకి వెళ్లి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. కార్యదర్శులతో మాట్లాడి ఏర్పాట్లపై సమీక్షించారు. ఏ. ఏ అంశాలపై అధ్యయనం చేయటానికి ఐఏఎస్‌లు వస్తున్నారని వాటిపై ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం లేకుండా ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని డిఎల్పిఓ మాధవి కార్యదర్శులకు సూచించారు.

"జటాయు" యంత్రంతో
రోడ్ల శుభ్రత సులభతరం: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రోడ్ల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ పనులను "జటాయు" యంత్రం సహాయంతో అతి తక్కువ సమయంలో అత్యంత సులభతరంగా పూర్తి చేయవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ తెలియజేశారు. స్థానిక వి ఆర్ పీజీ కాలేజ్ వై.ఎం.సి.ఏ మైదానం సమీపంలో జటాయు యంత్రం పనితీరును కమిషనర్ బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జటాయు యంత్రం చిన్న చిన్న వ్యర్ధాలతోపాటు కొబ్బరి బోండాలను సైతం వాక్యూమ్ ప్రెషర్ పద్ధతిలో పీల్చివేసి రోడ్లను శుభ్రపరు వస్తుందని తెలిపారు. వాహనాల కొనుగోలు ప్రక్రియలో భాగంగా ముందుగా నెల రోజులపాటు నగర వ్యాప్తంగా జటాయు యంత్రం సహాయంతో పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టనున్నామని, మెరుగైన ఫలితాలు కనబరిస్తే నూతన యంత్రాలను కొనుగోలు చేసి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నీట మునిగిన పొలాలు
వ్యవసాయ సాగుకు సిద్ధమవుతున్న రైతన్నలు
లోతట్టు ప్రాంతాల్లో నీట మునిగిన వరి నారుమడులు

విశాలాంధ్ర- కావలి రూరల్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల కావలి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న పొలాలు నీట మునిగాయి. రబీ సీజన్ మొదలవడంతో మండలంలోని రైతాంగం వ్యవసాయ సాగుకు సిద్ధమైనారు. అందులో భాగంగా గత 20 రోజుల నుంచి రైతులు పొలాల్లో వరి విత్తనాలను పోసుకున్నారు. కొందరు ముందస్తుగా నార్లు పోసుకోవడంతో 20 రోజులు నారు మడులు వచ్చాయి. మరికొందరు రైతంగం వరి విత్తనాలను పొలాల్లో చల్లుకున్నారు. ఎరువులు వేయని నారుమడులకు ఇలాంటి నష్టం అవకాశం లేదని రైతన్నలు చెబుతున్నారు. అదేవిధంగా 20 రోజులకు చెందిన నారుమడులకు ఎరువులు వేసినట్లయితే పొలాల్లో నిలిచిన నీరు వల్ల నారుమడులు కుళ్లిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఆరుతడి భూముల్లో నారుమడులకు ఇలాంటి ఇబ్బంది ఉండదు. అదేవిధంగా లోతట్టు పొలాల్లో నీరు నిలిచిపోయి ఉంటే నారుమడులు కుళ్లిపోయే ప్రమాదం ఉందని రైతాంగం తెలుపుతున్నారు. మొత్తం మీద కావలి రైతాంగానికి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఎలాంటి ఇబ్బందులు లేవని రైతన్నలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల రైతాంగం వ్యవసాయ సాగుకు సిద్ధమవుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతన్నలకి ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ వ్యవసాయ సాగు లో కావలి రైతాంగం అధిక దిగుబడులు సాధించడానికి కావలి వ్యవసాయ అధికారులు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ప్రజా పోరు కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రజా పోరు కరపత్రాలను సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య రైతు నాయకులు కాకు వెంకటయ్యతో కలిసి బుధవారం ప్రజా పోరు కరపత్రాలను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు ప్రజా సమస్యలపై పోరాడేందుకు ప్రజా పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ముఖ్యంగా వెలిగొండ ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయింపులో అన్యాయం జరిగిందని అవసరమైన ను విడుదల చేసి వెలుగొండ ప్రాజెక్టు ను పూర్తిచేసి మెట్ట ప్రాంత ప్రజలకు సాగు త్రాగునీరు అందించాలన్నారు. అలాగే వెలుగొండలో అంతర్భాగమైన పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ సీతారాం సాగర్ ప్రాజెక్టు ల పనులను ప్రారంభించాలన్నారు. రాజకీయ నాయకులు ప్రారంభించిన శిలాఫలకాలు సమాధి రాళ్లల తలపిస్తున్నాయని అన్నారు ఎన్నికల ముందు ఉమ్మడి ప్రభుత్వం చేసిన వాగ్దానాలను మరచి రాష్ట్ర ప్రజలను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని ఎద్దేవా చేశారు విద్యుత్ ట్రూఅప్ చార్జీలు ప్రభుత్వ భరించి ఉచిత ఇసుకను తక్షణమే అమలు చేయాలన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువులతో నియంత్రించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు భర్తీ చేసి నిరుద్యోగ భృతిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు మైనారిటీలు దళితులపై దాడులు అత్యాచారాలను అరికట్టాలని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే జెమిలీ ఎన్నికల ప్రతిపాదన విరమించుకోవాలన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్ పనులకు బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.